ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

- అక్రమ రవాణాను అరికట్టి, నిర్మాణ రంగంపై అదనపు ఆర్థిక భారం తగ్గించాలి
- కలెక్టర్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విజ్ఞప్తి

వినతిపత్రం ఇస్తున్న జీవన్ రెడ్డి

జగిత్యాల, జనవరి 3: జిల్లా కేంద్రంలో ఇసుక స్టాక్ పాయింట్‌ను ఏర్పాటు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాకు వినతిపత్రం అందించారు. ఈ మేరకు కలెక్టరేట్ భవన్‌లో బుధవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేసి, ఇసుక కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో గతంలో నిర్వహించిన ఇసుక స్టాక్ పాయింట్‌ను సంవత్సర కాలంగా నిలిపివేయడంతో భవన నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుక అందుబాటులో లేకపోవడంతో, ప్రైవేట్‌గా ఇసుక కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని, దీంతో భవన నిర్మాణాలు చేపట్టే వారిపై అదనపు ఆర్థిక భారం పడుతుందని వివరించారు. గతంలో ఇసుక స్టాక్ పాయింట్ ధరూరు క్యాంపు రామాలయం సమీపంలో నిర్వహించారని, ఆ స్థలాన్ని ప్రస్తుతం ప్రభుత్వపరంగా ఇతర అవసరాలకు వినియోగిస్తున్న నేపథ్యంలో జగిత్యాలలో మరోచోట స్థలాన్ని గుర్తించాలన్నారు. జిల్లా కేంద్రంలో రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన అందుబాటులో ఉన్న సుమారు ఐదు ఎకరాల స్థలాన్ని పరిశీలించాలని సూచించారు.

మోటర్ల దొంగలు చిక్కారు

వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

- ఇటీవలి కాలంలో వరుస చోరీలు
- దొంగల కోసం రైతులే కొద్దిరోజులుగా గస్తీ
- లక్ష్మీపూర్‌లో పట్టపగలే చోరీకి ముగ్గురు
- చాకచక్యంగా పట్టుకున్న రైతులు
- దేహశుద్ధి.. పోలీసులకు అప్పగింత

జగిత్యాల కలెక్టరేట్/ జగిత్యాల రూరల్, జనవరి 3: జగిత్యాల జిల్లాలో కొద్దిరోజులు వ్యవసాయ పంపు సెట్ల మోటర్లు ఎత్తుకెళ్తున్న దొంగల ముఠా ఎట్టకేలకు చిక్కింది. మోటర్లు పోతున్నాయని పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో రైతులే కాపుకాసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. జిల్లాలో ఇబ్రహీంపట్నం నుంచి మొదలుకొని మెట్‌పెల్లి, కోరుట్ల, కథలాపూర్, మేడిపెల్లి, మల్యాల మండలాల మీదుగా వరద కాలువ పారుతుంది. అయితే ఎస్సారెస్పీ పునర్జీవ పథకంలో భాగంగా వరద కాలువ ఏడాది పొడవునా నిండుకుండలా ప్రవహిస్తున్నది. సమీపంలోని వ్యవసాయ బావుల్లో పుష్కలంగా నీరు ఉంటున్నది. దీంతో అటు వరద కాలువ, ఇటు బావుల వద్ద మోటర్లు పెట్టుకుంటూ సేద్యం చేస్తున్నారు. ఈ క్రమంలో మోటర్లపై కన్నేసిన దొంగలు ఎత్తుకెళ్తున్నారు. ఇటీవలి కాలంలో జగిత్యాల రూరల్ మండలంలోనే 100కుపైగా మోటర్లు మాయమయ్యాయి. తిమ్మాపూర్, రఘురామలకోట గ్రామాల్లో 57, లక్ష్మీపూర్‌లో 20, జాబితాపూర్‌లో 15, కన్నాపూర్‌లో 10, పొలాస, మోతె, ధర్మారం, గోపాల్‌రావుపేట గ్రామాల్లో సైతం పదుల సంఖ్యలో మోటర్లను ఎత్తుకెళ్లారు. అయితే రైతులు పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. కానీ ఫలితం లేకపోయింది.

రైతులే గస్తీ.. చిక్కిన ముగ్గురు దొంగలు

జిల్లా వ్యాప్తంగా మోటర్ల దొంగతనాలు పెరిగిపోవడంతో రైతులు అలర్ట్ అయ్యారు. మోటర్ పోతే కొత్తది బిగించే దాకా పంటలకు నీరందని పరిస్థితి నెలకొనడంతో తమ పంట పొలాలను రక్షించుకునేందుకు నడుంబిగించారు. పగలూ రాత్రి సమయాల్లో గస్తీ కాయడం మొదలు పెట్టారు. పంట పొలాలు, కాలువలు, గ్రామాన్ని కలిపే రోడ్లపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో బుధవారం జగిత్యాల మండలం లక్ష్మీపూర్‌లో రైతుల వ్యవసాయ భూముల వద్ద కరెంటు మోటర్లు దొంగలిస్తున్న ముగ్గురు వ్యక్తులను రైతులు చాకచక్యంగా పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఇందులో జగిత్యాలకు చెందిన ఇద్దరు మైనర్లు ఉండడం విశేషం కాగా, నిజామాబాద్ చెందిన ఒకరు ఉన్నారు. కాగా, పట్టపగలే చోరీకి వచ్చి రైతులకు చిక్కడంతో స్థానికంగా సంచలనంగా మారగా, వారిని పూర్తి స్థాయిలో విచారించి దొంగల ముఠా గుట్టు రట్టు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

కాపర్ వైరుకు డిమాండ్ వల్లే..

కాపర్ వైరుకు మార్కెట్‌లో భారీ డిమాండ్ ఉంది. ఒక్కో మోటర్‌లో మూడు నుంచి ఐదు కిలోల దాకా కాపర్ వైరు ఉంటుంది. ఈ క్రమంలో వ్యవసాయ మోటర్లను చోరీ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వ్యవసాయ మోటర్లే కాదు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సైతం దొంగలు విడిచిపెట్టలేదు. ఇటీవలి కాలంలో పలు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైరును ఎత్తుకెళ్లారు. కాగా, కాపర్ వైర్‌ను అర్మూర్, ఖమ్మర్‌పెల్లి, నిజామాబాద్, బోధన్ ప్రాంతాలకు చెందిన పెద్ద ముఠాకు విక్రయిస్తారు. వారు అక్కడి నుంచి ఖమ్మం జిల్లాలో కాపర్ వైరును కరిగించే ఫ్యాక్టరీకి పంపిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. కాపర్ వైరు దొంగలది పెద్ద ముఠానే ఉందని, వీరి వ్యాపారం కోట్లలో ఉంటుందని భావిస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All
CHANGE OF NAME
★I, ISRATH SULTHANA, W/o. Syed Gouse, R/o. 3-6-395, Subhash Nagar, Karimnagar, TS. Changed My Name as ISHRATH SULTANA, W/o. Syed Gouse.
NT-319316
★I, DONTHI UMA, D/o. Donthi Papaiah, R/o. 2-10-1955, Bhagya Nagar, Karimnagar, TS. Changed My Name as ALGAM UMARANI, W/o. Algam Satyanarayana.
NT-319316
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

9న కొండగట్టులో తలనీలాల టెండర్

మల్యాల, జనవరి 3: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో తలనీలాలను పోగు చేసుకునేందుకు ఈనెల 9న టెండర్ కమ్ బహిరంగ వేలం, షీల్డ్, ఈ-టెండర్ ప్రక్రియకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి టంకశాల వెంకటేశం తెలిపారు. 2024 జనవరి 1 నుంచి 31 డిసెంబర్ 2024 వరకు ఏడాది కాలపరిమితితో టెండర్ ప్రక్రియకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 9 రోజుల పాటు ఆలయ పరిధిలో పోగు చేసిన తలనీలాలను సైతం హెచ్చు పాటదారుడికి అప్పగిస్తామన్నారు. వివరాలకు ఆలయ కార్యాలయంలో నేరుగా గానీ, లేదా 9491000653, 9848778154, 9490010887 సెల్ నంబర్లలో గానీ సంప్రదించాలని సూచించారు.

మెట్‌పల్లి రూరల్: రామారావుపల్లెలో మాట్లాడుతున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- రామారావుపల్లె గ్రామపంచాయతీ నూతన భవనం, అభివృద్ధి పనుల ప్రారంభం

మెట్‌పల్లి రూరల్, జనవరి 3: శక్తివంచన లేకుండా పనిచేస్తూ కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెట్‌పల్లి మండలం రామారావుపల్లెలో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనం, రూ. 3.18 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల ప్రహరీని, రూ. 7.30 లక్షలతో నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజలు కలిసికట్టుగా ఉన్నప్పుడే పల్లెలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల సంక్షేమానికి, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పటికీ నియోజకవర్గానికి రావాల్సిన నిధుల కోసం పోరాటం చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎగుర్ల లక్ష్మి, ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఎంపీడీవో భీమేశ్‌రెడ్డి, ఉపసర్పంచ్ పుప్పాల ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు అనిరెడ్డి మారుతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దరఖాస్తు ఫారాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- పలు గ్రామాల్లో అప్లికేషన్ల పరిశీలన

అనంతారంలో దరఖాస్తుల తీరును పరిశీలిస్తున్న కలెక్టర్

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 3: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం దరఖాస్తులను జిల్లాలో ఎవరు విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా హెచ్చరించారు. పట్టణంలో 25, 26 వార్డుల్లో, జగిత్యాల రూరల్ మండలంలోని అనంతారం, తక్కల్లపెల్లిలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభయహస్తం పథకానికి దరఖాస్తు ఫారాలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని, కొన్నిచోట్ల దరఖాస్తు ఫారాలను విక్రయిస్తున్నట్లు తెలిసిందని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దరఖాస్తు ఫారాల్లో అన్ని అంశాలను నమోదు చేశారో లేదో పరిశీలించి వారికి లబ్ధి చేకూరేలా చూడాలని అధికారులకు సూచించారు. దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు ప్రతులను జత చేసే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలనపై గ్రామాలు, మున్సిపాలిటీల్లో స్థానిక ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీపీవో దేవరాజ్, మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు, హౌసింగ్ డీఈ రాజేశ్వర్, మెప్మా పీడీ శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ ఏడీ నరేశ్ ఉన్నారు.

ఇంటింటికీ రాములోరి అక్షింతలు

- కొండగట్టులో ముత్యంపేట వాసుల ప్రత్యేక పూజలు
- లంబాడిపల్లిలో పాల్గొన్న మై విలేజ్ షో బృందం సభ్యులు

మల్యాల/కోరుట్ల/మేడిపల్లి/మారుతీనగర్, జనవరి 3: అయోధ్యలో రామ మందిర నిర్మాణం నేపథ్యంలో రాములోరి అక్షింతలను బుధవారం జిల్లాలోని పలు గ్రామాల్లో మహిళలకు అందజేశారు. రాములోరి అక్షింతలకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇంటింటా తిరుగుతూ అక్షింతలు వితరణ చేశారు. మల్యాల మండలం ముత్యంపేట, లంబాడిపల్లి, రాంపూర్, మేడిపల్లి మండలం కాచారం, కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకెళ్లారు. లంబాడిపల్లిలో మై విలేజ్ షో యూట్యూబ్ చానల్ బృంద సభ్యులు మిల్కూరి గంగవ్వ, మిల్కూరి ఆంజనేయులు (అంజి మామ), చందు, జీల అనిల్, శివ పాల్గొన్నారు. ముత్యంపేటలో అయోధ్య రామమందిర అక్షింతలు రాగా గ్రామానికి అనుబంధంగా ఉన్న కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారి చెంతకు తీసుకువచ్చారు. ఆలయ స్థానాచార్యుడు కపీందర్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


లంబాడిపల్లి గ్రామంలో అయోధ్య రామమందిర అక్షింతలతో మైవిలేజ్ షో బృందం సభ్యులు

ఐదో రోజూ.. 48,696

జగిత్యాల కలెక్టరేట్/ఇబ్రహీంపట్నం, జనవరి 3: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఐదో రోజైన బుధవారం జిల్లా వ్యాప్తంగా 48,696 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 57 గ్రామాల్లో, 134 మున్సిపల్ వార్డుల్లో సమావేశాలు నిర్వహించామని, గ్రామ పంచాయతీల పరిధిలో 38,943 దరఖాస్తులు, మున్సిపల్ పరిధిలో 9,753 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఐదు రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో 1,75,255, పట్టణ ప్రాంతాల్లో 56,932 దరఖాస్తులు మొత్తం కలిపి 2,32,182 వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఇబ్రహీంపట్నం కోజన్‌కొత్తూర్, కేశాపూర్, బర్దీపూర్‌లోని ప్రజాపాలనను కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్ పరిశీలించారు.

'ప్రజాపాలన' దరఖాస్తుల వెల్లువ

ఇబ్రహీంపట్నం: కోజన్‌కొత్తూర్‌లో దరఖాస్తును స్వీకరిస్తున్న ఆర్డీవో రాజేశ్వర్

పింఛన్ నామినీలుగా ఉద్యోగినుల పిల్లలు

జగిత్యాల జనవరి 3: భర్త నుంచి వేరుగా ఉండే మహిళా ఉద్యోగులకు కేంద్రప్రభుత్వం కొత్త వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు. ఈ ఉత్తర్వుల మేరకు కుటుంబ పింఛన్ కోసం నామినీలుగా ఇకపై పిల్లలను పేర్కొనవచ్చని వివరించారు. కేంద్ర సివిల్ సర్వీసెస్ (పింఛన్) నిబంధనలు-2021లోని 50వ క్లాజు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి లేదా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి లేదా పింఛన్ దారు మరణించినప్పుడు ఆ వ్యక్తి జీవిత భాగస్వామి కుటుంబ పింఛన్ అనర్హులైనప్పుడు లేదా చనిపోయినప్పుడు కుటుంబ పింఛన్ ఇతర సభ్యులకు అందుతుందని వివరించారు. అయితే తాజాగా ఈ ని బంధనలు మారుస్తూ మహిళా ఉద్యోగులు కుటుంబ పింఛన్‌కు నామినీలుగా భర్త కంటే ముందుగా సంతానాన్ని పేర్కొనేందుకు వీలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కేంద్ర పింఛన్, పింఛన్ దారుల సంక్షేమ విభాగం పేర్కొందని చెప్పారు. తాజా సవరణ మేరకు మహిళా ప్రభుత్వ ఉద్యోగి విడాకుల పిటిషన్, గృహ హింస కేసు, మహిళా రక్షణ చట్టం కింద కేసులను దాఖలు చేసిన అన్ని సందర్భాల్లో ఆమె భర్త కంటే ముందు అర్హత ఉన్న బిడ్డకు కుటుంబ పెన్షన్‌ను పంపిణీ చేయడానికి అనుమతినిస్తుందని తాజా నిబంధనలు, సవరణ వివరాలను హరి అశోక్ కుమార్ తెలిపారు.

అవిశ్వాసానికి వినతి

కథలాపూర్, జనవరి 3: సిరికొండ సింగిల్‌విండో చైర్మన్ చుక్క దేవరాజంపై 9 మంది డైరెక్టర్లు జిల్లా సహకార అధికారి సత్యనారాయణకు బుధవారం అవిశ్వాసంపై వినతిపత్రం అందజేశారు. 13 మంది సింగిల్ విండో డైరెక్టర్లు ఉండగా 9 మంది అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. అవిశ్వాసం ప్రకటించిన వారిలో వైస్ చైర్మన్ బత్తుల నరేశ్, డైరెక్టర్లు కిషన్‌రెడ్డి, గంగారెడ్డి, శ్రీధర్, లత, జీవన్‌రెడ్డి, గంగనర్సయ్య, మోహన్‌రెడ్డి, మహేశ్ ఉన్నారు.

రాజన్నకు విప్ అభిమానుల తలనీలాలు

కథలాపూర్, జనవరి 3 : వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపొందడంతో చింతకుంటకు చెందిన ఆయన అభిమానులు బుధవారం వేములవాడ రాజన్నకు తలనీలాలు సమర్పించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు.

ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతి కల్పించాలి

మెట్‌పల్లి, జనవరి 3: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతి కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక మెట్‌పల్లి డివిజన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరుతూ మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏవోకు అందజేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ తులసి ఆగమయ్య, కో-కన్వీనర్లు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా రాజేశ్

రాజేశ్‌కుమార్

మల్లాపూర్, జనవరి 3: జాతీయ బీసీ సంక్షేమ సంఘం మల్లాపూర్ మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన సిరిపురం రాజేశ్‌కుమార్ నియమితులయ్యారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండబేరి నరేశ్, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నల్లా వెంకటేశ్వర్లు నియామక ఉత్వర్వులను బుధవారం జారీ చేశారు. గ్రామాల్లో బీసీ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని రాజేశ్‌కుమార్ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కొడిమ్యాల, జనవరి 3: డబ్బుతిప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఏలేటి కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్‌కు చెందిన రెనే దవాఖాన ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 250 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ డబ్బు జగన్ మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ సూరకంటి ముత్యంరెడ్డి, గోల్కొండ రాజు, బొటుక శ్రీనివాస్, గాజుల ప్రసాద్, పుంద్ర శేఖర్‌రెడ్డి, రాజయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులున్నారు.

'జ్యోతి' విద్యార్థులకు డీఈవో అభినందన

జగిత్యాల, జనవరి 3: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్‌కు చెందిన టీ సంజన ఇటీవల రంగారెడ్డి జిల్లాలో జరిగిన 67వ ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో రజత పతకం, 8వ తరగతికి చెందిన సాత్విక్ జాతీయ స్థాయి జూనియర్ సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో రజత పతకం సాధించాడు. ఈ సందర్భంగా డీఈవో జగన్మోహన్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనికా రావు, అజిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ కొడుకు వివాహం గోవాలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. - జగిత్యాల కలెక్టరేట్, జనవరి 3


జగిత్యాల: సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న బీసీ నాయకులు

జిల్లాలో వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యారంగం అభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. - జగిత్యాల నెట్‌వర్క్, జనవరి 3

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి, జనవరి 3: కలెక్టర్ యాస్మిన్ బాషాను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై కలెక్టర్‌తో చర్చించారు.

మంత్రులను కలిసిన ప్రభుత్వ విప్ అడ్లూరి

మంత్రి సురేఖకకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధర్మపురి సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే అడ్లూరి

ధర్మపురి, జనవరి 3: బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను బుధవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని వారి నివాసంలో వారికి ధర్మపురి లక్ష్మీనరసింహస్వామివారి ప్రసాదం, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, నెలకొన్న సమస్యలపై చర్చించినట్లు విప్ లక్ష్మణ్‌కుమార్ తెలిపారు.

'సఖీ' సేవలు అభినందనీయం

జగిత్యాల, జనవరి 3: సఖీ, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని ఐఏఎస్ అధికారి షిల్ ఆశిష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రాన్ని జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ ఆడెపు భాస్కర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సఖీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, బాధిత మహిళల కోసం చేపడుతున్న కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలపై వారితో పాటుగా సఖీ కేంద్రం నిర్వాహకులు మనీల, ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. సఖీ కేంద్రం సేవలు ఎంతగానో తనను ఆకట్టుకున్నాయని వెల్లడించారు. అలాగే, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి హరీశ్‌ను బాలల సంరక్షణ కోసం జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా నమ్మాళ్వార్ పరమపదోత్సవం

కోరుట్ల వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక అలంకరణ

కోరుట్ల, జనవరి 3: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని అతి పురాతనమైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడు బీర్నంది నర్సింహాచార్యులు వైదిక నిర్వహణలో తిరువాయ్ ముడి సేవాకాలంలో నమ్మాళ్వార్ పరమపదోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శేష వాహనంపై భూదేవీ, శ్రీదేవీ సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, అభిషేకార్చన చేశారు. వెంకటేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో భక్తిగీతాలు ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ అధికారి విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, అర్చకులు శ్రీనివాసచార్యులు, నరసింహమూర్తి, ఆండాళ్ గోష్ఠి భజన బృందం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మల్లన్న జాతర

గొల్లపల్లి, జనవరి 3: మల్లన్నపేట మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. షష్ఠి ఏడు వారాల జాతర ఉత్సవాల్లో ఐదో వారమైన బుధవారం జాతర ఘనంగా సాగింది. స్వామిని ఐదు వేల మంది దర్శించుకున్నారు. స్వామికి ప్రీతిపాత్రమైన పరమాన్నం, బెల్లమన్నంతో బోనాలు వండి ఆలయం చుట్టు ప్రదక్షిణ చేశారు. స్వామికి పట్నాలు వేయడం, బెల్లం తూకంతో మొక్కులు చెల్లించుకోవడం ఇక్కడి ప్రత్యేకత. ప్రత్యేక దర్శనం, పట్నాల టికెట్ల ద్వారా రూ. 26,620 వచ్చినట్లు ఆలయ ఫౌండర్, ట్రస్ట్ కొండూరి శాంతయ్య, ఈవో విక్రమ్ తెలిపారు.

ఘనంగా కామాక్షి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ

కోరుట్ల, జనవరి 3: పట్టణంలోని పురాతనమైన మహాదేవస్వామి ఆలయంలో బుధవారం కామాక్షి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠాపన, శ్రీచక్ర ప్రతిష్ఠ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ఆలయ ప్రధానార్చకుడు పాలెపు భరద్వాజ శర్మ వైదిక నిర్వహణలోయంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, బలి ప్రదానం, పూర్ణహుతి, ప్రథమపూజ జరిపించారు. శ్రీచక్ర దాత, ప్రతిష్ఠ ఉత్సవ నిర్వహణ దాతలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

రాత్రికి రాత్రే.. త్రిశక్తి ఆలయం ఎదుట గోడ

- నిర్మించినగుర్తు తెలియని వ్యక్తులు

మారుతీనగర్, జనవరి 3: త్రిశక్తి ఆలయం ఎదుట రాత్రికి రాత్రే అక్రమంగా గోడ నిర్మించిన ఘటన బుధవారం మెట్‌పల్లిలో చోటు చేసుకుంది. ఈ మేరకు త్రిశక్తి ఆలయ అధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం గోడ నిర్మాణంపై ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్లకు, సీఐ లక్ష్మీనారాయణ,